
www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## మే మొదటి వారంలో ఎప్‌సెట్.. జేఈఈ తర్వాతే పరీక్షలు!

3



హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 210 | మంగళవారం | 24- 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## షేక్ హసీనాను అప్పగించండి



తొలిఅడుగు, న్యూఢిల్లీ: మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు

2

## నో డిటెన్షన్ విధానం రద్దు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విధానం రద్దు కావడంతో.. 5, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా పాస్ కావాల్సిందే. లేని పక్షంలో

2

- జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదు
- స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడు
- సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారు
- పుష్ప సినిమాపై సీతక్క హాట్ కామెంట్స్



## స్మగ్లర్ హీరో అంటే..

# అదేం సినిమా..?

తొలిఅడుగు, ములుగు : అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు.

అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

మరోవైపు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

2

## 71 వేల మంది యువతకు జాబ్ లెటర్‌లు

### ఇది స్వతహాగా భారీ రికార్డు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. ప్రధాని మాట్లాడుతూ భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు

2


## సీఎం నివాసం వద్ద నిరసన



తొలిఅడుగు, శ్రీనగర్: జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా నివాసం వద్ద విద్యార్థులు, రాజకీయ నేతలు నిరసన తెలిపారు. లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని పాలనా యంత్రాంగం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం ఒమర్ అబ్దుల్లా కుమారుడు, ఆయన సొంత పార్టీకి చెందిన ఎన్సీ ఎంపీ రుహుల్లా మెహదీ తోపాటు ప్రతిపక్షానికి చెందిన పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ, ఆ పార్టీ నేత వహీద్ పారా, అవామీ ఇతిహాద్ పార్టీ చీఫ్ ఇంజినీర్ రషీద్ సోదరుడు షేక్ ఖుర్షీ

2

## వరుసగా రెండో రోజూ భూకంపం



తొలిఅడుగు, ప్రకాశం: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో మరోసారి భూ ప్రకంపనలు వచ్చాయి. జిల్లాలోని ముండ్లమూరు మండలంలో సెకను పాటు భూమి కంపించగా.. సింగన్నపాలెం, మారెళ్లలో భూకంపం వచ్చింది. శనివారం కూడా ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో భూమి కంపించిన విషయం

2

## తొక్కిసలాటపై కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



తొలిఅడుగు, హైదరాబాద్ : సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై

2

## అమెరికాలో తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద మృతి



తొలిఅడుగు డెస్క్ : అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవలే వరుసగా భారతీయ విద్యార్థుల మరణాలు కలవరానికి గురి చేస్తున్నాయి. ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల కోసం యూఎస్ వెళ్లిన పలువురు విద్యార్థులు అక్కడ జరిగిన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన 25 ఏళ్ల బండి వంశీ

2

## మరో శుభవార్త



తొలిఅడుగు, హైదరాబాద్ : నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా

2

## షేక్ హసీనాను అప్పగించండి

**మొదటిపేజీ తరువాయి** 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు. హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హోం అడ్వైజర్ జహంగీర్ ఆలమ్ తెలిపారు.

# వరుసగా రెండో రోజూ భూకంపం

**మొదటిపేజీ తరువాయి** తెలిసిందే. వరుసగా రెండు రోజులు భూప్రకంపనలు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. శనివారం రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రతతో భూకంపం సంభవించినట్టుగా హైదరాబాద్‌లోని ఎన్‌జీఆర్ఐ వెల్లడించింది. ప్రకాశం జిల్లా పశ్చిమ అద్దంకి ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నదని తెలిపింది. ముండ్లమూరు మండలంలో సుమారు రెండు సెకన్లపాటు భూమి కంపించినట్టుగా స్థానికులు పేర్కొన్నారు. శంకరాపురం, తాళ్లూరు, పసుపుగల్లు, మారెళ్ల, వేంపాడు, తూర్పు కంభంపాడు, రామభద్రాపురం, గంగవరం, వంటి సమీప గ్రామాల్లోనూ భూమి కంపించిందని పేర్కొన్నారు. దీంతో ముండ్లమూరు పాఠశాలలో విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఉద్యోగులు సైతం బయటకు వచ్చారు.

## తొక్కిసలాటపై కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మాట్లాడారు. అయితే కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఇవాళ(సోమవారం)ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు.ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీని ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## నో డిటెన్షన్ విధానం రద్దు..

**మొదటిపేజీ తరువాయి** పై తరగతులకు అనుమతించారు. ఇకపై 5, 8 తరగతుల విద్యార్థులను ఫెయిల్ చేసే అవకాశం ఉంది. 5, 8 తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది. ఫెయిలైన విద్యార్థులకు 2 నెలల వ్యవధిలో మరోసారి పరీక్ష నిర్వహించనున్నారు. ఫెయిలైన వారు 2 నెలల్లో పాస్ అయితే పైతరగతికి వెళ్లే అవకాశం ఉంటుంది. నో డిటెన్షన్ విధానం విద్యాహక్కు చట్టం ద్వారా అమల్లోకి వచ్చింది. అయితే ఈ నిబంధన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 3 వేల స్కూళ్లకు మాత్రమే వర్తించనుంది. ఇందులో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ కూడా ఉన్నాయి. ఇక ఇప్పటికే నో డిటెన్షన్ విధానాన్ని 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు రద్దు చేశాయి. ఈ నిబంధనను అమలు చేయడం అనేది రాష్ట్రాల వ్యక్తిగత నిర్ణయం అని కేంద్రం పేర్కొంది.

## అమెరికాలో తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద మృతి

**మొదటిపేజీ తరువాయి** గతేడాది జులైలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిన్నెసోటాలో పార్ట్‌టైం జాబ్ చేస్తూ.. ఎంఎస్ చదువుతున్నాడు. అయితే, అతడు ఆదివారం తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కారులో శవమై కనిపించాడు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న హన్మకొండ జిల్లాకు చెందిన యువకులు ఆదివారం ఉదయం వంశీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతితో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## 71 వేల మంది యువతకు జాబ్ లెటర్లు

**మొదటిపేజీ తరువాయి** తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు.

పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు.

# మరో శుభవార్త



దుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

# స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా?

**మొదటిపేజీ తరువాయి** సోమవారం గాంధీ భవన్‌లో మాట్లాడుతూ.. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు.

హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేసే ప్రయత్నం అల్లు అర్జున్ చేశారని వివరించారు. అయినా ఒక మహిళ ప్రాణాలు పోతే ప్రతి పక్షాలకి బాధ్యత ఉండదా? అని ప్రశ్నించారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. టాలీవుడ్‌లో అన్ని సమస్యలు దిల్ రాజుకు తెలుసునన్నారు. అందుకే ఆయనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు.

ఫిల్మ్‌నగర్‌ని నెలకొల్పింది కాంగ్రెస్ పార్టీనేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురందేశ్వరి



కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

## సీఎం నివాసం వద్ద నిరసన

**మొదటిపేజీ తరువాయి** తదితర నేతలు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు. జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడక ముందు ఈ ఏడాది ఆరంభంలో లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని పాలనా యంత్రాంగం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు. కాగా, జమ్ముకశ్మీర్‌లోని రాజకీయాలు ఆర్టికల్ 370, రాష్ట్ర పునరుద్ధరణ చుట్టూ తిరుగుతున్నాయని, అయితే యువత గురించి ఎవరూ మాట్లాడటం లేదని ఇల్తిజా ముఫ్తీ విమర్శించారు. వారికి చాలా డిమాండ్లు ఉన్నాయని తెలిపారు. రిజర్వేషన్లు సమానంగా ఉండాలని అన్నారు. రిజర్వేషన్లు హేతుబద్ధం చేస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన ఎన్సీ ప్రభుత్వం ఆ వాగ్దానాలను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. మరోవైపు సీఎం ఒమర్ అబ్దుల్లా ఈ నిరసనపై స్పందించారు. విద్యార్థి నేతలను తన కార్యాలయంలోకి పిలిపించారు. సమస్యలపై వారితో ఆయన మాట్లాడారు.

## మే మొదటి వారంలో ఎప్‌సెట్.. జేఈఈ తర్వాతే పరీక్షలు!

తొలిఅడుగు, హైదరాబాద్ : ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను మే మొదటి వారంలో నిర్వహించే అవకాశముంది. ఇంజినీరింగ్‌కు మూడు రోజులు, ఫార్మసీ, అగ్రికల్చర్‌కు రెండు రోజులపాటు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సారి కూడా ఎప్‌సెట్ నిర్వహణ బాధ్యతలను జేఎన్టీయూకే అప్పగించారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ డీన్‌కుమార్‌ను పరీక్ష కన్వీనర్‌గా ఉన్నత విద్యామండలి నియమించింది. కేవలం పరీక్షల షెడ్యూల్ మాత్రమే విడుదల చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టీజీఎస్ వర్గాలతో ఉన్నత విద్యామండలి సంప్రదింపులు జరుపుతున్నది. మే రెండో వారంలో ఎప్‌సెట్ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయానికొచ్చారు. పరీక్షా తేదీలను ఖరారుచేసి, పూర్తి షెడ్యూల్‌ను జనవరిలో ప్రకటిస్తారు.

# సినిమా ప్రేక్షకుల భద్రత కోసంచట్టం తేవాలి



తొలి అడుగు, జనగామ, డిసెంబర్ 23: సినిమా ప్రేక్షకుల భద్రత కోసం చట్టం తేవాలని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేవతి చట్టం తేవాలని భవిష్యత్తులో రేవతి కుటుంబం లాగా ఎవ్వరు బలి కాకుండా చూడాలన్నారు. సినిమా వినోధం, ప్రేక్షకుల భద్రత చట్టం తేవాలన్నారు. సినిమాలు తీసే వారికే హక్కులు ఉన్నాయా....??? వాళ్ళే 90% సబ్బండా వర్గాల సంపద, ప్రజల శ్రమ శక్తిని, రక్తాన్ని జుర్రుతున్నారు, టికెట్ల ధరలు పెంచి పచ్చి మోసం చేస్తున్నారు. సినిమాలు చూసే ప్రేక్షకులకు, సినిమాలో పని చేసే వారికి హక్కులు ఏమి లేవు, ఒకవేళ ప్రమాదంలో చనిపోతే ఇన్సూరెన్స్, నష్ట పరిహారం ఎవరు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిస్కార మార్గాలు ఉస్మానియా విద్యార్థులుగా, బహుజన విద్యార్థి సంఘాలుగా పోరాడుతామన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఒక ప్రత్యేకంగా ఒక చట్టం తేవాలని సినిమా ప్రమాదంలో, చనిపోయిన వారికి భద్రత, భరోసా కల్పించే బాధ్యత పై చట్టం తేవాలన్నారు.

# లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం







తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 23 : పట్టణం లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం మిలీనియం అధ్యక్షులు గాదె నర్సింహులు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది. విద్యార్థులకు గణిత రంగోలి, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ ఛైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, పూర్వ రీజనల్ ఛైర్మన్ శ్రీరాం శ్రీనివాస్, జోన్ ఛైర్మన్ రంగరాజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... నిత్య జీవితంలో గణితం అనేది చాలా ప్రాముఖ్యత పాత్ర కలిగి ఉండటమే కాకుండా ప్రజల అవసరాలకు ఉపయోగపడుతుందని అందుకే ప్రతీ సంవత్సరం డిసెంబర్ 22న గణిత పితామహుడు శ్రీనివాస రావు రామానుజం జయంతి సందర్భంగా గణిత దినోత్సవం జరుపుకొని ఆయనను గుర్తు చేసుకొని ఆయన గొప్పతనాన్ని విద్యార్దులకు వివరించడం జరిగింది. గణిత రంగోలి ద్వారా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించడం జరిగింది. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, రవీందర్, గణిత ఉపాధ్యాయిని ముదిగొండ రాణి, తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి





తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 23 : హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో భారతదేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి వారి బృందంతో కలిసి పీవీ గాడ్ వద్ద ఆయన సమాధికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మనదేశం ఒకనాడు ప్రపంచ దేశాలతో పోటీ పడడంలో కీలక పాత్ర పోషించిన వారు మన పివి భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలను సమన్వయం చేస్తూ ఆర్థిక ఎదుగుదలలో ఎనలేని సేవ చేశారన్నారు. ఆర్థిక శాస్త్రంలో పరిణతి పొందిన నాయకులుగా పేరుగాంచారు. ఆర్థిక శాస్త్రంలో ఎన్నో సంస్కరణలు చేశారు. ఎన్నో భాషల్లో ప్రావీణ్యం కలిగి అందరి మనసులో స్థిరాస్థానాన్ని పొందినవారు మనతెలుగు బిడ్డ అని అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న సందర్భంలో పార్టీలకతీతంగా అందరి సలహాలు సూచనల మేరకు పరిపాలన సాగించి గొప్ప ఔన్నత్యం ఉన్న నాయకునిగా నిలిచారని గుర్తు చేశారు. అటువంటి వారిని స్మరిస్తూ, ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి భావనపల్లి గంగాధర్, సీనియర్ నాయకులు గడ్డం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నిలిచిన విద్యా సేవలు



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 23 : నంగునూరు మండల కేంద్రంలో నిలిచిపోయిన విద్యకు సంబంధించిన సేవలు గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఒప్పందం ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని నంగునూరు మండలం సమగ్ర శిక్ష బాధ్యులు దాసరి పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 14 రోజుల నుండి సిద్దిపేట కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మె చేయడం జరుగుతుంది. నంగునూరు మండలంలోని నర్మెట కేజీబీవీలో ఉపాధ్యాయుల సమ్మె బాట పట్టడం వల్ల విద్యార్థులకు విద్యాబోధన నిలిచిపోయింది. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ పద్మ, ఉపాధ్యాయులు సంగీత, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రజిత, సి సి ఓ మధుసూదన్, సిఆర్పీలు అశోక్, మోహన్ బాబు, రేణుక, పిటిఐలు చంద్ర శేఖర్, బాబు, రమేష్, రాజు, సుధాకర్, శ్రీనివాస్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇంటి పన్నులు వసూలు



తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 23 చిన్నకోడూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్నులు కడితేనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ప్రజల నుండి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని గ్రామాల్లో అధికారులతో సర్వే చేస్తున్నారు. దీనిని ఆసరా చేసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను కడితేనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతుందని ఇంటి పన్ను కట్టకుంటే మీకు ఇల్లు రాదని పేద ప్రజలకు మభ్య పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బలవంతపు వసూలు కు పాల్పడుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని మేము పొద్దస్తమానం కూలి నాలి పనిచేసుకొని 300 రూపాయలు సంపాదిస్తే జీవనం గడుస్తున్న తరుణంలో ఇంటి పన్నులు కట్టడం మూలిగే నక్క పై తాటి పండు పడ్డ విధంగా మా బతుకులు తయారయ్యాయని ఆయా గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనిచేద్దాం అంటే కూలి దొరకడం లేదని నెల మొత్తం రోజులలో 15 రోజుల కూలికి పోతే ఇల్లు గడవడం కష్టంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఎంతో ఆసరా అవుతుందని పేద ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంటుందని 10 సంవత్సరాల కాలంలో ప్రజలు సొంతింటి కలల నిజం చేసుకునే ఋణములో గ్రామపంచాయతీలు దీన్ని ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ప్రజాప్రతినిధులు, అధికారులు బలవంతపు ఇంటి పన్నులు వసూలపై చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 23 సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం నర్సాపురంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్రబోలు రాజిరెడ్డి తనిఖీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యకు సంక్షేమ హాస్టళ్లకు పెద్దపీట వేస్తుందన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం 40% డైట్ చార్జీలు అత్యధికంగా కాస్మోటిక్ చార్జీలు పె కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారన్నారు. హాస్టల్ ను సందర్శించి హాస్టల్ విద్యార్థుల తో వారితో కలిసి భోజనం చేయడం జరిగింది.రేవంత్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులందరికీ ఒక విధమైన ఆహారం అందించాలన్న సంకల్పంలో చేపట్టిన కామన్ డైట్ మెనూ లో భాగంగా సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో కలిసి క్లాస్ రూమ్ లను సందర్శించి విద్యార్థుల తో మాట్లాడి వారి స్టడీ పై ఆరాతీశారు. అలాగే భోజన వసతులు, కిచెన్ రూమ్ లను సందర్శించి అక్కడ ఉన్న వసతులపై ఆరా తీశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం చార్జీలు పెంచిందని విద్యార్థుల భవిష్యత్ బాగుకోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రబోలు రాజిరెడ్డి ,వార్డు అధ్యక్షులు నాయిని సాయి మల్లు, రెండవ వార్డ్ ఇంచార్జ్ అరిగే రాజేందర్, మోత్కూరి శ్రీనివాస్ , రవి కర్రోళ్ల రంజిత్, ఇందిరమ్మ కమిటీ మెంబెర్ బద్రి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 23 సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన మామిడి తిరుపతి గౌడ్ (38) అనారోగ్యంతో ఆదివారం రోజున మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి గౌడ సంఘం తరపున 5 వేల రూపాయలు, హార్వెస్టర్ యూనియన్ తరుపున 10,000/- రూపాయలు, గ్రామ ట్రాక్టర్ యూనియన్ తరుపున 5,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్, రాజు గౌడ్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, మల్లేశం యాదవ్, హార్వేస్టర్ యూనియన్ అధ్యక్షులు కొల్ల నరేందర్ రెడ్డి, యాదవరెడ్డి, కనుకయ్య, పరమేశ్వర్ రెడ్డి, సంపత్, తిరుపతి రెడ్డి, సదానందం, సంపత్, పరుశురాములు, మల్లేశం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన : ఐటీపాముల రవీంద్ర

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ డిసెంబర్ : 23 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన గోళ్ల నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగినది. వలిగొండ పట్టణ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటీపాముల రవీంద్ర వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 6,000/- రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాస్, పల్లెర్ల సుధాకర్ పల్లెర్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అరూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, డిసెంబర్ : 23 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గత 20 రోజుల నుండి పల్లె దవాఖానలో డాక్టర్ లేక అనారోగ్యానికి గురైన రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయంపై సోమవారం రోజు జరిగే గ్రీవెన్స్ డే సందర్భంగా అర్రూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేయడం జరిగినది. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా కలెక్టర్ వెంటనే స్పందించి డి ఎం హెచ్ ఓ దృష్టికి తీసుకువెళ్లి అరూరు గ్రామంలో వెంటనే డాక్టర్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి నరసింహారెడ్డి, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలక మర్రి కనకచారి తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తాబీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**– చెక్కుల పంపిణీలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 23 : తలకొండపల్లి మండలంలో 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు.మండలంలో దేవకీ గార్డెన్లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదిముభారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కల్వకుర్తి అభివృద్ధి ప్రాధికార కోసం నిరంతరం కృషి చేేస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,నాయకులు తదితరులు ఉన్నారు.

## రైతు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది

**– ఆమనగల్ సింగల్ విండో కార్యాలయం వద్ద ఘనంగా రైతు దినోత్సవం**




తొలిఅడుగు, అమనగల్, డిసెంబర్ 23 : అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రైతు అభివృద్ధి చెందుతేనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అభిప్రాయపడ్డారు. సోమవారం ఆమనగల్లు సింగల్ విండో కార్యాలయం వద్ద పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్యతో కలిసి అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతుల చే కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం రైతులను శాలువలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే బీద రైతులను ప్రభుత్వం మరింత చేయూత అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా వ్యవహరించి వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు, పెట్టుబడి సాయం, ఐదు లక్షల ఇన్సూరెన్స్, రుణమాఫీ అందించిన ఘనత గత ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. అదేవిధంగా సింగల్ విండోల ద్వారా రైతన్నలకు సబ్సిడీపై రుణాలు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు శ్రీ పాల్, ధోల్యా నాయక్, వెంకటేష్, నాయకులు రైతులు యాదయ్య, జంగయ్య, గన్యా, రూప్ సింగ్, రాజేష్, యాదమ్మ, రాములమ్మ, సీఈఓ దేవేందర్, సిబ్బంది మహేష్, సురేష్, అల్లాజి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు.. కడ్తాల్ గ్రామ రైతులను విద్యుత్ వలయాల నుండి కాపాడండిలి

**– మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 23 : కడ్తాల్ గ్రామం మీదుగా విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని మాజీ సర్పంచ్ గ్రామ రైతులతో కలిసి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసి ఇప్పటికే కడ్తాల్ గ్రామ సరిహద్దుల గుండా 220/400/765 %ఖఎ% సాంద్రత కలిగిన హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఐదు మార్గాల గుండా ఏర్పాటు చేయడంతో ఇప్పటికే రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ క్రమంలో బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ ట్రాన్స్మిషన్ వారు ఏర్పాటు చేస్తున్న మరొక కొత్త 765%ఖఎ% పవర్ లైన్ ఏర్పాటుతో కడ్తాల్ పరిధిలో మిగిలి ఉన్న వ్యవసాయ పొలాల రైతులు పూర్తిగా నష్టపోనున్నట్లు కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు. విద్యుత్ లైను ఏర్పాటుకు సంబంధించిన కాంట్రాక్టర్లు ఆయా ప్రాంత రైతులకు, పట్టాదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు విద్యుత్ చట్టం 2003లోని కనీస ప్రామాణికాలు పాటించకుండా, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్ కు రైతులతో కలిసి వివరించినట్లు తెలియజేశారు. ఇట్టి విషయమై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ విద్యుత్ ఎస్ఇ పవర్ గ్రిడ్ వారితో చర్చించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, రైతులు ఎగిరి శెట్టి గాంధీ, గూడూరు పెంటారెడ్డి, గోరేటి జంగయ్య, మూడ నరసింహ, గూడూరు జంగారెడ్డి, శివరాజ,అభిషేక్ రెడ్డి, సుదర్శన్, బోసు రవి, శివరామకృష్ణ,రమేష్, గూద రాములు, వెంకట్ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కరపత్రాలు స్టిక్కర్ల ఆవిష్కరణ



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 23 : మండల కేంద్రమైన పరవాడ పంచాయతీలో శ్రీ సీతారాముల దేవాలయం కేంద్రంగా హైందవ శంఖారావం కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కరపత్రాలు స్టిక్కర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది. ప్రతీ గ్రామంలో 100 మంది వెళ్ళే విధంగా ఆలోచన చేయాలి అని చెప్పడం జరిగింది. ప్రతీ గ్రామంలో దేవాలయం కేంద్రంగా ధార్మిక జట్టు సభ్యులు ఏర్పాటు చేసిన భక్తులు అందరూ వచ్చే విధంగా ఆలోచన చేయాలి. ప్రతీ గ్రామంలో ధార్మిక జట్టు సభ్యులు 25 మంది ఏర్పాటు చేసిన నెలలో ఒకసారి అయినా సత్సంగము, ప్రతి పౌర్ణానికి సామూహిక హారతి, వారం వారం భజన కార్యక్రమం చేయాలని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో మాతృమూర్తులు పోతల చిట్టెమ్మ , భద్రవతి, వి అమ్మజి, వానపల్లి సూరిబాబు, దేవరపల్లి ప్రసాద్, నక్కా బ్రహ్మాజి, నర్సింగరాజు, ఎస్ దేముడు, లాలం రామారావు, రెడ్డి రామారావు, శెసెట్టి పైడిరాజు జి విశేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి

**– సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**



తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 23 : జనగామ: జనగామ బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని ఈ నెల 27. 28 తేదీలలో స్టేషన్ ఘన్పూర్ లో నిర్వహించే సిపిఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారులి.

లిసోమవారం జనగామ పట్టణంలో ఐదో వార్డు ఏసీ రెడ్డి కాలనీలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి అధ్యక్షత వహించగా మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి అదాని ఆస్తులను పెంచే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం పది ఏండ్లుగా పాలిస్తున్న అభివృద్ధి మాట పక్కన పెట్టిఅదాని సేవలో మునిగిపోతున్నారని విమర్శించారు. జెమిని ఎన్నికల వల్ల రాష్ట్రాల ఉనికిని కోల్పోతాయని. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే జమిలి ఎన్నికలను తెరపైకి తెచ్చారన్నారు. బిజెపి మొదటి నుండి ఆర్ఎస్ఎస్ కనుసనల్లో హిందుత్వ భావజాలాన్ని ప్రజల్లో నింపేదానికోసం పథకం ప్రకారం పని చేస్తున్నారని అనేక సందర్భాలలో తేటతెల్లమైందన్నారు. ఇప్పుడు దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చెప్పించి అమలు చేయడానికి కుట్ర పన్నుతున్నారన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 27 28 తేదీలలో జరిగే మహాసభల్లో గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ మళ్లీ మూడు సంవత్సరాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని. అని అన్నారు జనగామ జిల్లా అభివృద్ధి కావడం కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు మరియు తాగునీరు సాగునీరు మరియు యువతకు ఇండస్ట్రియల్ ఉపాధి కోసం సిపిఎం ఈ మహాసభలలో తీర్మానాలు చేయబోతుందని అన్నారు లిమొదటి రోజున జరిగే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మరియు రాష్ట్ర కార్యదర్శులకు సభ్యులు ఎండి అబ్బాస్ గారు మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ప్రజలు కవులు కళాకారులు మేధావులు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశార లి.ప్రజలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి పల్లెల లలిత బూడిద ప్రశాంత్ శాఖ కార్యదర్శిలు బూడిది అంజమ్మ పాము బిక్షపతి మేడ ఆనందం రమేష్ తాండ్ర సునీత స్వప్న శాలిని మల్లయ్య కోటయ్య స్వప్న అరుణ పసలాది హరీష్ బాబు సారమ్మ రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వినతి



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 23 : రాష్ట్రంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏ ఈ సి ఈ ఏ జి3045 విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువగలం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చినటువంటి హామీల మీద రాష్ట్ర కోఆర్డినేటర్ పి రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు స్పందిస్తూ విద్యుత్ కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ కార్మికులకు సహకరించిన తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహా యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు కేవలం ఒక భూటకం

**– రెవిన్యూ సదస్సులో పరిష్కారం కానీ భూ సమస్యలు**
**– దళితులకు అందుబాటులో లేని రెవిన్యూ అధికారులు**




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 23 : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, పెంట సీమ బోనంగి గ్రామంలో గల దళితులు కొత్తపల్లి కుటుంబాలకు చెందిన సర్వేనెంబర్ 43/1 లో ఉన్న జిరాయితీ భూమిలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం జరిగినది.దీని కారణంగా గతంలో రీ సర్వే కూడా జరగలేదని కొత్తపల్లి కుటుంబీకులు ఆవేదన చెందుతున్నారు అంతేకాకుండా పెంటసీమ బోనంగి రెవిన్యూ పరిధిలో గల భూమిని దేశపాత్రునిపాలెం రెవిన్యూ డాక్యుమెంటుతో మా భూమిని కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని ఈ విషయం పలుమార్లు వీఆర్వో కి తెలియపరిచిన పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు ఈ విషయంపై కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ పరిష్కార వేదికగా రెవిన్యూ సదస్సు కార్యక్రమంలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పరవాడ తాసిల్దారు అంబేద్కర్ కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన మా దిక్కు చూసే నాథుడే లేకపోయారని ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు పై విషయం తెలుసుకుందామంటే వీఆర్వో గ్రామంలోకి రావడం లేదు చేరవానికి అందుబాటులో ఉండడం లేదు అని వాపోతున్నారు. రెవిన్యూ సదస్సులు ఒట్టి బూటకమేనని ఇది కేవలం ప్రభుత్వ మనుగడ కోసమేనని ఈ సదస్సులో ఏ ఒక్క భూ సమస్య కూడా పేద ప్రజలకు సవ్యంగా జరగదని దళిత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మా దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు.

# కరెంట్ చార్జీల బాదుడు పై వై.ఎస్.ఆర్.సి.పి నేతలు పోరుబాట

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 23 : అనకాపల్లి జిల్లా వై.సి.పి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కరెంట్ చార్జీల బాదుడు పై వై.ఎస్.ఆర్.సి.పి పోరుబాట వేల కోట్లు బాదుతున్న కూటమి సర్కార్ పై నిరసన స్వరం పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు డిసెంబర్ 27 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గా కేంద్రాల్లో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్దకు ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి మరియు కరెంట్ చార్జీలు తగ్గించ వలసింది గా ఎలక్ట్రికల్ అధికారులను కలిసి వినతిపత్రం అందజెయవలసిందిగా ఎంపీపీ లకు, జడ్పీటీసీ లకు, వైస్ ఎంపీపీ ల కు, సర్పంచ్ లకు, ఎంపీటీసీలకు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అందరూ కలిసి కట్టుగా వెళ్లి జయప్రదం చెయ్యాలని పార్టీ శ్రేణులుకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కాంబల జోగులు, పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పి.ఎస్ రాజు, సబ్బవరం ఎంపీపీ బొకం సూర్యకుమారి రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారవు, అంతకాపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, బోణి నాయుడు, సబ్బవరపు ముత్యాల నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# పచ్చి మిర్చి తినడం వల్ల ఇన్ని లాభాలున్నాయా..?

తొలిఅడుగు, ఆరోగ్యం :పచ్చిమిర్చి.. మనందరి ఇళ్లలో పచ్చి మిర్చి తప్పనిసరిగా ఉంటుంది. ఎందుకంటే%ొ%కూరలు, పచ్చళ్ళు, ఊరగాయలు.. ఇలా ప్రతీ వంటకంలో పచ్చిమిరపకాయలు వాడుతుంటారు. ఘాటు వంటకాలను ఇష్టంగా తినేవారు మరింత రుచి కోసం పచ్చిమిర్చిని ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే పచ్చి మిర్చి కేవలం రుచి, ఘాటు కోసం మాత్రమే కాదు.. పుష్కలమైన పోషకాలు కూడా అందిస్తుందని మీకు తెలుసా..? పచ్చిమిరపకాయలో ఐరన్, పొటాషియం, విటమిన్లు సి, ఎతో సహా అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ సరైన శారీరక పనితీరుకు కీలకమైనవి. అనేక ఆరోగ్యప్రయోజనాలు కలిగి ఉన్నాయని చెప్తున్నారు నిపుణులు. పచ్చి మిరపకాయలలో ఉండే ముఖ్య పదార్థం క్యాప్సైసిన్%ొ%జీవక్రియను వేగవంతం చేస్తుంది. క్యాప్సైసిన్ వేడిని ఉత్పత్తి చేయడం ద్వారా జీవక్రియను పెంచుతుంది. వేగవంతమైన జీవక్రియ వలన నిల్వ చేయబడిన కొవ్వు విచ్ఛిన్నం అయిపోయి బరువు తగ్గడం జరుగుతుంది.



మిరపకాయలలో విటమిన్ %దీ%5 ఉండటం వల్ల కొవ్వు ఆమ్లాల విచ్ఛిన్నం సులభం అవుతుంది. ఇక పచ్చి మిరపకాయల్లో కేలరీలు కూడా ఉండవు. పచ్చి మిరపకాయలు విటమిన్ ఎను పుష్కలంగా కలిగి ఉన్నాయి. ఇవి కంటి చూపు మెరుగ్గా ఉండేందుకు సహాయపడతాయి. పచ్చి మిరపకాయల్లో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ విటమిన్ సి చర్మాన్ని బిగుతుగా, ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఫైటోన్యూట్రియెంట్స్ ముడతలు, మచ్చలు, మొటిమలు, దద్దుర్లకు సమర్థవంతంగా చికిత్స చేస్తాయి. ఇక విటమిన్ ఇ చర్మానికి మేలు చేసే సహజమైన నూనెలను సృష్టిస్తుంది. భోజనంతోపాటు పచ్చి మిర్చి తీసుకోవడం సంతోషాన్ని ఇస్తుందని%ొ% ఆందోళనను తగ్గిస్తుందని పలు అధ్యయనాలు చెప్తున్నాయి. వీటిలో ఉండే క్యాప్సైసిన్ యాంటీ డిపెసెంట్ గా వర్క్ చేస్తుంది. ఆనందకరమైన మానసిక స్థితి కొనసాగించేందుకు కారణం అవుతుంది.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే మీరు చక్కెరను అధికంగా తింటున్నారని అర్థం..!

తొలిఅడుగు, ఆరోగ్యం :ఏ ఆహారాన్ని కూడా మనం అతిగా తినరాదు. అతిగా తినడం వల్ల ఔషధం కూడా విషంగా మారుతుందని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ విషయాన్ని అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో బయటి తిండి అతిగా తింటున్నారు. జంక్ ఫుడ్‌కు అలవాటు పడి వాటిని లాగించేస్తున్నారు. కొందరు ప్రతి రోజూ జంక్ ఫుడ్‌ను తింటుంటే మరికొందరు వారంలో 2 లేదా 3 రోజుల పాటు ఇదే ఫుడ్‌ను తింటున్నారు. బయట లభించే ఆహారాలు కాస్త రుచిగానే ఉంటాయి కనుక మరింత ఎక్కువ ఆహారాన్ని లాగించేస్తుంటారు. ఇక ఇదే జాబితాలో స్వీట్లు కూడా ఉంటాయి. స్వీట్లు అన్నా చాలా మందికి ఎంతో ఇష్టంగానే ఉంటుంది. ఈ క్రమంలోనే తమకు నచ్చిన స్వీట్లను అయితే మరీ ఎక్కువగా లాగించేస్తారు. అయితే చక్కెర ఎక్కువ తినడం మంచిది కాదని, ఇది మనకు అనేక విధాలుగా హాని చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పలు లక్షణాలు కనిపిస్తుంటే మాత్రం మీరు చక్కెరను ఎక్కువగానే తింటున్నట్లు అర్థం చేసుకోవాలని వారు అంటున్నారు. ఇక ఆ లక్షణాలు ఏమిటంటే..

తీపి తినాలనిపిస్తుంది..

ఎంత ఆహారం తీసుకున్నప్పటికీ ఇంకా శక్తి లేనట్లుగా నీరసంగానే ఉంటే అప్పుడు మీరు చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తింటున్నట్లు భావించాలి. ఈ విధంగా జరిగితే మీలో ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. డయాబెటిస్ వస్తుంది. దీంతో ఆహారం తిన్నా కూడా శరీర కణాలకు అందదు. ఫలితంగా ఎంత తిన్నా కూడా ఇంకా నీరసంగానే శక్తి లేనట్లు అనిపిస్తుంది. కనుక మీకు ఇలా అవుతుంటే మీరు చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తింటున్నారేమో ఒక్కసారి చెక్ చేసుకోండి. అలా తింటుంటే వెంటనే వాటిని తినడం తగ్గించండి. లేదంటే డయాబెటిస్‌కు దారి తీస్తుంది. ఇక తీపి పదార్థాలను అధికంగా తినే వారికి ఆ యావ ఎక్కువగా ఉంటుంది. పదే పదే తీపి తినాలనిపిస్తుంది. ఇలా జరుగుతున్నా కూడా మీరు చక్కెరను ఎక్కువగా తీసుకుంటున్నట్లు అర్థం చేసుకోవాలి. ఈ అలవాటును వెంటనే మానుకోవాలి. లేదంటే నష్టం జరుగుతుంది.



చర్మ సమస్యలు..

అధికంగా బరువు పెరగడం కూడా చక్కెర ఎక్కువ తింటున్నారనడానికి సంకేతంగా చెప్పవచ్చు. మీరు ఉన్నట్లుండి సడెన్‌గా బరువు పెరిగితే మీ ఆహారంలో చక్కెర లేదా పిండి పదార్థాలు ఎక్కువగా చేరుతున్నాయేమో గమనించండి. అలా గనక జరిగితే డైట్‌ను కంట్రోల్ చేయండి. ఆయా ఆహారాలను తక్కువగా తీసుకునేందుకు లేదా పూర్తిగా మానేసేందుకు ప్రయత్నించండి. దీంతో బరువు తగ్గుతారు. ఫలితంగా చక్కెర లేదా పిండి పదార్థాలను తినాలనే యావ తగ్గుతుంది. చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తినే వారికి తరచూ దురదలు వస్తుంటాయి. చర్మం రంగు మారుతుంది. కొందరికి గజ్జి కూడా వస్తుంది. అలాగే చర్మం పగిలినట్లు అవుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నా కూడా మీరు చక్కెరను అధికంగా తింటున్నట్లు అర్థం చేసుకోవాలి.

ఆందోళన, కంగారు..

చక్కెర లేదా పిండి పదార్థాలను అధికంగా తినేవారికి మూడ్ కూడా సరిగ్గా ఉండదు. ఎల్లప్పుడూ ఏదో కోల్పోయిన భావనలో ఉంటారు. అలాగే మూడ్ మారుతుంటుంది. ఆందోళన, కంగారు, చిరాకు ఉంటాయి. ఈ లక్షణాలు గనక ఉంటే మీరు చక్కెరను అధికంగా తింటున్నట్లు అర్థం చేసుకోవాలి. చక్కెర లేదా పిండి పదార్థాలను అధికంగా తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థపై సైతం ప్రభావం పడుతుంది. దీంతో శరీర రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. ఫలితంగా సులభంగా ఇన్‌ఫెక్షన్ల బారిన పడతారు. ఇన్‌ఫెక్షన్లు ఒక పట్టాన తగ్గవు. కాబట్టి ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే వెంటనే జాగ్రత్త పడండి. మీరు చక్కెర లేదా పిండి పదార్థాలను ఎక్కువగా తింటున్నట్లు తెలుసుకోండి. ఆ పదార్థాలను తినడం తగ్గించండి. లేదా పూర్తిగా మానేయండి. బదులుగా తాజా పండ్లు లేదా కూరగాయలు, ఆకుకూరలను తినండి. దీంతో ఈ లక్షణాలన్నీ దూరమవుతాయి. ఆరోగ్యంగా ఉంటారు.

# పచ్చి బొప్పాయిని తీసుకుంటే ఊహించని ఆరోగ్య లాభాలు మీ సొంతం..!



తొలిఅడుగు, ఆరోగ్యం :పచ్చి బొప్పాయి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ పండు అనేక వ్యాధులను తరిమికొట్టేందుకు ఉపయోగపడుతుంది. ఒక నెల రోజుల పాటు ప్రతిరోజూ ఒక గిన్నె పచ్చి బొప్పాయిని తింటే, మీరు అద్భుతమైన ప్రయోజనాలను పొందుతారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ ఒక గిన్నె నిండా పచ్చి బొప్పాయిని ఒక నెల రోజులు తింటే పొట్ట సంబంధిత సమస్యలు తగ్గుతాయి. బొప్పాయిలో విటమిన్ సి, ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిని, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బొప్పాయిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇది ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌తో పోరాడటానికి సహాయపడుతుంది, అదే సమయంలో చర్మ స్థితిస్థాపకతను పెంచుతుంది. వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది. బొప్పాయిలోని ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆరోగ్యంగా.. ఫిట్ గా ఉండడానికి సహాయపడుతుంది. బొప్పాయిలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, మధుమేహం ఉన్నవారికి బొప్పాయిని ఒక గొప్ప ఆహారంగా మారుస్తుంది. పచ్చి బొప్పాయిలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్లు ఏ, సీ, ఈ, బీ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఇంకా ఎంజైమ్ లు, ఫైటోన్యూట్రియెంట్ లు కూడా చాలానే ఉంటాయి. పచ్చి బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ చాలా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే పాపైన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియని మెరుగుపరచడంలో అద్భుతంగా పని చేస్తుంది. పచ్చి బొప్పాయి శరీరాన్ని క్లీన్ గా ఉంచుతుంది. మీరు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఎంజైమ్ లు కొవ్వు కరిగించడంలో సహకరిస్తాయి. పచ్చి బొప్పాయి చికాకు లేదా ఇన్ ఫెక్షన్ల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వాపు, గొంతు ఇన్ ఫెక్షన్లు, శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల భారీ నుంచి కాపాడుతుంది.

# నానబెట్టిన ఒక్క వాల్‌నట్ తింటే చాలు.. కొలెస్ట్రాల్‌కు చెక్, గుండె సమస్యలు పరార్..!


తొలిఅడుగు, ఆరోగ్యం :వాల్‌నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉన్నాయి. అందుకే వాల్‌నట్స్ తినడం వల్ల మెదడు ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తికి మేలు చేస్తుంది. వాల్ నట్స్ లో ప్రొటీన్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. వాల్నట్‌లో ఫైబర్, ఆంటో ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాల్నట్స్ అంటేనే డ్రైఫ్రూట్స్ లో పెట్టింది పేరు. ఇందులో విటమిన్స్, ఒమేగా 3 ఫ్యాట్ యాసిడ్స్ ఉంటాయి. మధుమేహ రోగులు నానబెట్టిన వాల్‌నట్స్ తినడం వల్ల మంచి ప్రయోజనం పొందుతారు. వాల్‌నట్‌లు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతాయి. వాల్‌నట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకాన్ని నివారించడానికి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. ఇలాంటి పరిస్థితుల్లో రోజూ వాల్ నట్స్ తీసుకుంటే క్లీన్ గా ఉంటారు. వాల్‌నట్స్‌లో మీ ఎముకలు, దంతాలను బలంగా మార్చే అనేక లక్షణాలు ఉన్నాయి. వాల్‌నట్స్‌లో ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, వాల్‌నట్స్‌లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు కూడా వాపును తగ్గిస్తాయి. వాల్ నట్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అధిక రక్తపోటు ఉన్నవారికి వాల్‌నట్‌లు ప్రయోజనకరంగా ఉంటాయి. ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది గుండెకు మేలు చేస్తుంది.





# అది నిజంగా నా విజయమే

తొలిఅడుగు, సినిమా : 'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అచీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రెడిట్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.




తొలిఅడుగు, సినిమా : ప్రమోద్‌దేవా, రణధీర్, కీర్తన, స్వర్గం ముస్కాన్, రాజేందర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం

# మర్రిచెట్టు కింద మనోళ్లు

'మర్రిచెట్టు కింద మనోళ్లు'. నరేష్‌వర్మ ముద్దం దర్శకుడు. శ్రీ నారసింహ చిత్రాలయ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఆదివారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, నటుడు నాగమహేష్ కెమెరా స్విచాన్ చేశారు. థర్డ్ ఐయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ, రాజీవ్ కనకాల, ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షులు దామోదరప్రసాద్, నిర్మాత సి.కల్యాణ్, రష్మి ఠాగూర్ అతిథులుగా పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. 'మర్రిచెట్టు కింద మనోళ్లు' అనే టైటిల్ వల్ల ప్రారంభానికి ముందే సినిమా జనాల్లోకి వెళ్లిపోయిందని దర్శకుడు చెప్పారు. చిత్రంలో నటించడం పట్ల పాత్రధారులంతా ఆనందం వెలిబుచ్చారు. ఇంకా సహ నిర్మాతలు ఆకుల రిషేంద్ర నరసయ్య, బీసు చందర్‌గౌడ్ కూడా మాట్లాడారు.

# క్రికెట్‌కి సచిన్.. ఇండియన్ సినిమాకు శంకర్

తొలిఅడుగు, సినిమా :'శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్రైక్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జె సూర్య కూడా మాట్లాడారు.




# ఈసారి ఆ తప్పు జరగదు..



తొలిఅడుగు, సినిమా : ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 %-% శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా- వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.

# 'చిన్ని సాంగ్' ఫ్రమ్ 'డాకు మహారాజ్'




తొలిఅడుగు, సినిమా :గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తున్న 109వ చిత్రం 'డాకు మహారాజ్' నుండి అద్భుతమైన పాటను రిలీజ్ చేశారు మేకర్స్.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తున్న 109వ చిత్రం 'డాకు మహారాజ్'. దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ 'చిన్ని' అంటూ సాగే విషాదంపైన పాటను రిలీజ్ చేశారు. అనంత శ్రీరామ్ లిరిక్స్, థమన్ సంగీతం హైలెట్‌గా నిలిచాయి.